క్లుప్తంగా

నేడు డిప్యూటీ సీఎం పర్యటన

పెనుమూరు(కార్వేటినగరం) : పెనుమూరు మండలం చార్వాకనపల్లె సచివాలయ పరిధిలోని సోమనందాపురం గ్రామంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి పాల్గొంటారని ఏఎంసీ చైర్మన్ బండి కమలాకర్ రెడ్డి తెలిపారు. ఉదయం 8 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలు, సమస్యలను డిప్యూటీ సీఎం తెలుసుకుంటారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

నేడు మున్సిపల్ సమావేశం

పుత్తూరు రూరల్: పుత్తూరు మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం బుధవారం ఉదయం 11 గంటలకు స్థానిక వైఎస్సార్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు కమిషనర్ కేఎల్ఎన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. చైర్మన్ ఏ.హరి అధ్యక్షతన జరిగే సమావేశానికి కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు, అధికారులు విధిగా హాజరు కావాలని పేర్కొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం


సూచనలిస్తున్న ఎంపీడీఓ శ్రీదేవి

గంగాధరనెల్లూరు: జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీఓ శ్రీదేవి తెలిపారు. మండలంలోని ఎల్లమరాజుపల్లె సమీపంలోని కనికలమ్మగుట్ట జగనన్న కాలనీలో నిర్మాణ పనులను మంగళవారం పరిశీలించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ఉగాది నాటికి గృహ ప్రవేశం చేసే విధంగా లబ్ధిదారులు పనులు పూర్తి చేయాలన్నారు. నిర్మాణ పనులు పూర్తయిన వెంటనే బిల్లులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. సచివాలయ సిబ్బంది దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈఓపీఆర్డీ శివయ్య, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఏకాంబరం పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ గ్రామాల్లో శ్మశాన వాటికలు


మాట్లాడుతున్న తహసీల్దార్ పుల్లారెడ్డి

వెదురుకుప్పం: ఎస్సీ,ఎస్టీ గ్రామాలకు శ్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని తహసీల్దార్ పుల్లారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మాంబేడు సచివాలయంలో సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ శ్మశాన వాటికల కోసం ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు. వీలైనంత త్వరగా భూములను గుర్తించి కేటాయించాలన్నారు. అనంతరం మాంబేడు అంగన్ వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పిల్లలకు కోడిగుడ్లు పంపిణీ చేశారు. పచ్చికాపల్లంలో దాతలు ఇచ్చిన కోడిగుడ్లను పిల్లల తల్లిదండ్రులకు అంగన్‌వాడీ టీచర్ ఉమకు అందజేశారు. జెడ్పీటీసీ సభుడు సుకుమార్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బండి గోవర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ మాజీ ఉపాధ్యక్షుడు రోశిరెడ్డి, డీడీఓ సుబ్రమణ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

రిపబ్లిక్ వేడుకల్లో అంబేడ్కర్ ఫొటో పెట్టాలి

చిత్తూరు కలెక్టరేట్: జిల్లా కేంద్రంలో అధికారికంగా నిర్వహించే రిపబ్లిక్ డే వేడుకల్లో అంబేడ్కర్ ఫొటోను పెట్టాలని ఎస్సీ, ఎస్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వినాయకం మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. అంబేడ్కర్ సేవలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

పక్కాగా అంగన్‌వాడీ నిర్వహణ

చిత్తూరు రూరల్: అంగన్‌వాడీ కార్యకలాపాలను లోపాలు లేకుండా పక్కాగా నిర్వహించాలని సీడీపీఓ శ్యామ్‌సుగుణకుమారి తెలిపారు. చిత్తూరు మండలం నాయనిచెరువు అంగన్‌వాడీ కేంద్రాన్ని మంగళవారం ఆమె తనిఖీ చేశారు. పిల్లల హాజరు, రికార్డులు, పౌష్టికాహార పంపిణీ తదితర అంశాలపై ఆరా తీశారు. పిల్లల తల్లిదండ్రులు, గర్భిణులు, బాలింతలతో మాట్లాడారు. నిబంధనల మేరకు పౌష్టికాహారం అందించాలన్నారు. రక్తహీనత లోపంపై గర్భిణులకు అవగాహన కల్పించి, పౌష్టికాహారం తీసుకునేలా చూడాలని కార్యకర్తకు సూచించారు.

జేసీని కలిసిన ఎన్‌హెచ్ పీడీ


జేసీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న పీడీ కార్తీక్‌రెడ్డి

చిత్తూరు కలెక్టరేట్ : నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎన్‌హెచ్ (జాతీయ రహదారుల) శాఖ పీడీ కార్తీక్ రెడ్డి మంగళవారం జాయింట్ కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాలో జరుగుతున్న పలు జాతీయ రహదారుల పనుల పురోగతిపై చర్చించారు. పనులు వేగవంతం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని పీడీకి జేసీ సూచించారు.

ఇంటింటా సంక్షేమ ఆనందం


వీర్లగుడిలో పథకాల లబ్ధిని వివరిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

పాలసముద్రం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ లబ్ధి అందుతోందని, ఎక్కడికి వెళ్లినా తాము పథకాల లబ్ధితో ఆనందంగా ఉంటున్నామని ప్రజలు చెబుతున్నారని డిప్యూటి సీఎం కళత్తూరు నారాయణస్వామి తెలిపారు. మంగళవారం మండలంలోని వెంగళరాజు కుప్పం సచివాలయ పరిధిలోని గుట్టమీదఇండ్లు, వీర్లగుడి, కన్నికాపురం గ్రామాల్లో పీహెచ్‌సీ చైర్మన్ ఎస్ శివప్రకాష్ రాజు, జెడ్పీటీసీ సభ్యుడు అన్బళగన్, వైస్ ఎంపీపీలు శేఖర్, పుష్ప, సర్పంచ్ లిల్లీ ఆధ్వర్యంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని అంకెలతో సహా వివరించారు. సంక్షేమ లబ్ధి బుక్‌లెట్‌ను అందజేశారు. సమస్యలను తెలుసుకుని తక్షణం పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. అర్హతే ప్రామాణికంగా కులమతవర్గ రాజకీయాలకు అతీతంగా పథకాలను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వంలో గుర్తించిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సచివాలయానికి రూ.20 లక్షల మంజూరు చేయడం సుస్థిర సంక్షేమ పాలనకు నిదర్శనమన్నారు. 50 ఇళ్లకు ఒక వలంటీర్‌ను నియమించడంతో పాటు గ్రామ సచివాలయ వ్యవస్థతో ప్రభుత్వ సేవలను ఎక్కడికక్కడే అందిస్తున్నట్లు తెలిపారు. పేద, బడుగు బలహీనవర్గాలకు అండగా.. రైతన్నలకు చేదోడు నిలుస్తున్న పేదల పక్షపాత ప్రభుత్వం తమదని తెలిపారు. కనీవినీ ఎరుగని స్థాయిలో పథకాల ద్వారా లబ్ధిదారుల ఖాతాలతే లబ్ధి చేకూరిందని వివరించారు. ప్రజలంతా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వెంటే ఉన్నారని, తమకు మేలు చేసే ప్రభుత్వాన్ని మళ్లీ ఎన్నుకోవడం కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఆర్‌బీకే చైర్మన్ పోలయ్య, ఎంపీడీఓ ఎస్ విద్యావతి, తహసీల్దార్ బాలు, ఏపీఎం పరిద్‌మస్తాన్, హౌసింగ్ డీఈ వెంకటేశ్వర్లు, ట్రాన్స్‌కో ఏడీ జ్ఞానేశ్వర్, ఏపీఓ బాల, ఎంపీటీసీ గోవిందరాజు, మండల మాజీ అధ్యక్షురాలు ఇందిరమ్మ, సర్పంచులు భాస్కర్‌రెడ్డి, మహేష్‌బాబు, శోభ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తులసియాదవ్, నాయకులు శేఖర్‌రాజు, సుబ్రమణ్యరెడ్డి, కేశవరెడ్డి, కుట్టి, బాబు, వరదరాజు, త్యాగరాజ్, షణ్ముగరెడ్డి, అరుల్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ జగనన్నే సీఎం కావాలి



మాకు సంక్షేమ పథకాలు ఇంటి తలుపు తట్టి అందిస్తున్నారు. ఆసరా, రైతు భరోసా, అమ్మఒడి నగదు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి మా బ్యాంకు ఖాతాల్లో జమచేస్తున్నారు. ఇలాంటి సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలుంటే మళ్లీ జగనన్నే సీఎం కావాలని కోరుకుంటున్నాం. – కోమల, ఇందిరానగర్ కాలనీ

అన్ని పథకాలు అందాయి



పేద, బలహీనవర్గాలు పథకాల లబ్ధితో ఆర్థికంగా సంతోషంగా ఉన్నారు. హామీలను నెరవేర్చిన ఏకైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి. నాకు వైఎస్సార్ ఆసరా, అమ్మఒడి, రైతు భరోసా, జగనన్న చేదోడు పథకాలు అందాయి. – చాన్‌బేగం, మైనారిటీకాలనీ

పెద్ద కొడుకులా జగనన్న



కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాం. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక జగనన్న చేదోడు, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా పథకాల లబ్ధి అందింది. ఆ నగదుతో రెండు పాడిపశువులు కొనుగోలు చేసి, పాడితో ఆనందంగా జీవనం సాగిస్తున్నాం. –ఎస్ లోకేశ్వరి, ఇందిరానగర్ ఆదిఆంధ్రవాడ

ఆర్‌బీకేలో విజిలెన్స్ తనిఖీలు


రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

వెదురుకుప్పం: మండలంలోని పెరుమాళ్లపల్లె రైతు భరోసా కేంద్రంలో మంగళవారం విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. తిరుపతికి చెందిన విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రవి, అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ విజయకుమార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వం నుంచి రైతు భరోసా కేంద్రం ద్వారా రైతులకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. రాయితీపై ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పరికరాలు అందిస్తున్నారా లేదా అంటూ అధికారులను అడిగితెలుకున్నారు. అనంతరం గ్రామానికి సమీపంలోని రైతులు సాగుచేసిన పంటలను పరిశీలించారు. అక్కడి రైతులతో మాట్లాడారు. రైతు భరోసా కింద రైతులకు డబ్బులు జమ అవుతున్నాయా...పంటల బీమా చెల్లిస్తున్నారా లేదా...ఈ క్రాప్ నమోదు సకాలంలో చేస్తున్నారా వంటి పలు అంశాలను తెలుసుకున్నారు. కియోస్క్ యంత్రం, విత్తనం మొలక శాతం పరీక్ష కిట్లు, రాయితీ ద్వారా పురుగుల మందులు రైతు భరోసా కేంద్రాల ద్వారా అందుతున్నాయా అని రైతుల అభిప్రాయాలను సేకరించారు. వ్యవసాయాధికారి వనిత, సర్పంచ్ శశికుమారి, వ్యవసాయ సహాయకులు ఈశ్వరరెడ్డి, ఆనందరెడ్డి పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పథకాల లబ్ధి

నగరి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఇంటింటా సంక్షేమ వెలుగులు నిండుతున్నాయని మంత్రి ఆర్కేరోజా సోదరుడు, వైఎస్సార్ సీపీనేత రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. మంగళవారం విజయపురం మండలం మల్లారెడ్డికండ్రిగలో వార్డు వాక్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా పథకాలు అర్హులందరికీ అందుతున్నాయని తెలిపారు. వైస్ ఎంపీపీ బాలాజీ, దశరథరాజు, పార్టీ కన్వీనర్ గోపి, కో–ఆర్డినేటర్ రాజేంద్రన్, ఆర్‌బీకే చైర్మన్ గుణశేఖర్‌రెడ్డి, ఆనందన్, నాయకులు శివరాజు, ప్రసన్న, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

108లో ప్రసవం



గంగాధరనెల్లూరు: మండలంలోని లక్ష్మిరెడ్డి పల్లెకు చెందిన సోనియా మంగళవారం 108 అంబులెన్స్‌లో ఆడపిల్లకు జన్మనిచ్చింది. వివరాలిలా.. పురిటి నొప్పులు మొదలయిన వెంటనే కుటుంబసభ్యులు 108కి ఫోన్‌లో సమాచారం అందించారు. అంబులెన్స్‌లో గ్రామానికి వెళ్లి గర్భిణి సోనియాను చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలిస్తున్నారు. జీడీనెల్లూరు సమీపంలోనే ఆమెకు పురిటినొప్పులు ఎక్కువయ్యాయి. అంబులెన్స్ సిబ్బంది ఈఎన్‌టీ అనసూయ, పైలెట్ రసూల్ వాహనాన్ని పక్కన ఆపి, సురక్షితంగా ప్రసవం చేశారు. అనంతరం చిత్తూరు ప్రభుత్వాస్పత్రిలో చేర్పించారు.

శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని గెలిపించండి



ప్రచారంలో పాల్గొన్న వెంకటరమణారెడ్డి

శ్రీరంగరాజపురం : ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్ రెడ్డికి గ్రాడ్యుయేట్లు ఓటు వేసి గెలిపించాలని జెడ్పీటీసీ సభ్యుడు రమణప్రసాద్ రెడ్డి కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి పట్టభద్రులను ఆయన మంగళవారం కలిశారు. వైఎస్సార్ సీపీ బలపరుస్తున్న తూర్పు రాయలసీమ (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్ రెడ్డిని గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ గంగాధర నెల్లూరు నియోజకవర్గ పరిశీలకుడు వెంకటరమణ రెడ్డి కరపత్రాలు అందించారు. నాయకులు జనార్దన్, విజయబాబు, మణి, అమృతరాజు, మహేష్, ఏకాంబరం, లోకనాథరాజు పాల్గొన్నారు.

ఆడపిల్లల సంరక్షణ అందరి బాధ్యత


నగరి: మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం


నింద్ర: వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ

నగరి : ఆడపిల్లల పట్ల వివక్ష విడనాడాలని, ఆడపిల్లల సంరక్షణ అందరి బాధ్యతని మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధి పుదుపేట జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలను బాలురతో సమానంగా ఎదిగే అవకాశాలు లభించేలా చూడాలన్నారు. ఆకాశంలో సగం తామంటూ.. అన్ని రంగాల్లో సత్తా చాటుతున్న ఆడవారికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పూర్తిగా సహకారం అందిస్తోందన్నారు. ఎంఈవో శ్రీదేవి మాట్లాడుతూ సమాజంలో బాలికల సంరక్షణతోపాటు హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల అంశాలపై అవగాహన కల్పించడమే ధ్యేయంగా ఏటా బాలిక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీడీపీవో కృష్ణవేణి మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్, కౌన్సిలర్ మోహన్‌రాజ్, హెచ్ఎం ప్రసన్న కుమారి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ

నింద్ర: బాలికల సంరక్షణ బాధ్యత అందరిదని వైద్యాధికారి కల్యాణి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బాలికల దినోత్సవం సందర్భంగా బాలికా సంరక్షణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలకు 21 సంవత్సరాలుదాటిన తర్వాతే వివాహం చేయాలన్నారు. గర్భ సమయంలో లింగనిర్ధారణ నేరమని తెలిపారు. ఆడపిల్లల పట్ల వివక్ష చూపకూడదన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ గోపి, డీపీఎంవో


జీడీనెల్లూరు : పీహెచ్‌సీ వద్ద ప్రతిజ్ఞ చేయిస్తున్న వైద్యాధికారి దివ్య

ముని సుబ్బారెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

లింగవివక్షను రూపుమాపుదాం

గంగాధరనెల్లూరు: లింగ వివక్షను రూపుమాపాలని తూగుండ్రం పీహెచ్‌సీ మెడికల్ అధికారి దివ్య తెలిపారు. స్థానిక పీహెచ్‌సీ ఆవరణలో మంగళవారం జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ లింగ భేదం లేకుండా ప్రతి ఒక్కరినీ చదివించాలన్నారు. విద్యతో ఆర్థిక అసమానతలు తొలగిపోతాయని తెలిపారు. సరివిరెడ్డిపల్లి సమీప గురుకుల బాలికల ఉన్నత పాఠశాలలో ఆరోగ్యవిద్యాధికారి రాజేంద్రప్రసాద్ బాలికల చట్టాలపై అవగాహన కల్పించారు. వైద్యాధికారి ప్రశాంతి, ప్రిన్సిపాల్ దమయంతి, సూపర్‌వైజర్ సీతావరలక్ష్మి, పీహెచ్ఎన్ కృష్ణమ్మ పాల్గొన్నారు.

మహిళా సాధికారతతో అభివృద్ధి

నగరి : మహిళా సాధికారతతో దేశాభివృద్ధి సాధ్యమని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ అన్నారు. మంగళవారం కళాశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బాలికలపై వివక్ష తగదన్నారు. మహిళా సాధికారత సెల్ కౌన్సిలర్ ఎ.ఇందిరా ప్రియదర్శిని, వైస్ ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం, అధ్యాపకులు చిన్నపాపమ్మ, పంకజ, షర్మిల, విద్యార్థులు పాల్గొన్నారు.


నగరి: మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ వేణుగోపాల్


కార్వేటినగరం: మాట్లాడుతున్న డాక్టర్ లత

బాల్య వివాహాలను నియంత్రించాలి

కార్వేటినగరం: బాల్య వివాహాలను సంఘటితంగా అడ్డుకుని, బాలికల ఉన్నతికి, అభివృద్ధికి కృషి చేయాలని మహిళా ఎంపవర్మెంట్ కో ఆర్డినేటర్ డాక్టర్ సీఎస్ లతఅన్నారు. మంగళవారం ప్రభుత్వ డిగ్రీకళాశాలలో జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. అధ్యాపకులు డాక్టర్ వెంకటేశన్, విష్ణుప్రియ, అశ్విని, జేకేసీ మెంటర్ లోకేశ్వర్ పాల్గొన్నారు.

రథ సప్తమి పోస్టర్ల ఆవిష్కరణ


పోస్టర్ల ఆవిష్కరణలో అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు

నగరి : పట్టణంలో టీటీడీ అనుబంధంలో ఉన్న శ్రీకరియ మాణిక్యస్వామి వారి ఆలయంలో ఈనెల 28వ తేదీన జరుగనున్న రథసప్తమి, ప్రత్యేక ఆర్జిత కల్యాణోత్సవం పోస్టర్లను మంగళవారం ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ ఆవిష్కరించారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు, భక్తులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ కోవిడ్‌తో ఆగిన ఈ ఉత్సవాలు రెండేళ్ల తరువాత ఈ ఏడాది జరగనుండడంతో గతంలో కంటే భారీగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. విద్యుత్ దీపాలంకరణ, పుష్పాలంకరణ ప్రత్యేకంగా ఉంటుందని, అధిక సంఖ్యలో ప్రసాద వినియోగం చేస్తామన్నారు. ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్న టీటీడీ ఈవో, స్థానిక ఆలయాల జేఈవోకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానార్చకులు మారుతి ప్రసాద్, వేద పండితుడు రాంప్రసాద్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

సస్యరక్షణతో అధిక దిగుబడులు


వేరుశెనగ పంటను పరిశీలిస్తున్న ఏఓ హేమలత

కార్వేటినగరం: పంటల సాగులో రైతులు సస్యరక్షణ చర్యలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి హేమలత అన్నారు. మంగళవారం మేజర్ పంచాయతీ కార్వేటినగరం పరిసర ప్రాంతాల్లో సాగులో ఉన్న వరి, వేరుశెనగ, మిరప, రాగి పంటలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగాం మాట్లాడుతూ రైతులు వ్యవసాయ అధికారులు ఇచ్చే సూచనలు, సలహాలను పాటిస్తే మంచి దిగుబడి సాధించవచ్చని తెలిపారు. మిరప పంట నాటిన ప్రతి 15 రోజులకు ఒకకసారి వేప నూనె పిచికారీ చేయడం ద్వారా ముడత రోగం దూరమవుతుందని, ఆకు పైభాగంలో ఉధృతి ఎక్కువగా ఉంటే పైముడత నివారణకు ఇమిడాక్లోప్రిడ్0.2 మిల్లీలీటర్ల మందును లీటరు నీటితో కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. ఆకు కింది భాగంలో ముడత నివారణకు టోకన్ మందు 0.5 గ్రాములు, వేప నూనె 2 మిల్లీలీటర్లను లీటర్ నీటితో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. జింకు లోపం నివారణకు ఆఖరి దుక్కిలో ఎకరాకు 20 కిలోల జింక్ సల్ఫేట్ ఎరువు వినియోగించాలని తెలిపారు. చెరకు, పంటలో ఇనుము దాతు లోపం ఉన్న ఆకులు పత్రహరితం కోల్పోయి, లేత పసుపు రంగులో పాలిపోయినట్లు కనిపిస్తే అన్నభేదిని 20 గ్రాములు, గ్రాము నిమ్మ ఉప్పును లీటరు నీటిలో కలిపి పదిరోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలని సూచించారు. వేరుశెనగ పంటలో ఆకుమచ్చ తెగులు నియంత్రణకు మాంకోజెబ్ 2 గ్రాములు లేదా హైక్సాకోనజోల్ 2 మిల్లీలీటర్లను లీటరు నీటితో కలిపి పిచికారీ చేయాలన్నారు. వేరుశెనగ పంట అక్కడక్కడ ఎండి పోవడం, చనిపోయినట్లయితే, వేరుకుళ్లు లేదా కాండం కుళ్లు తెగులు నియంత్రణకు సాఫ్ పొడి 25 గ్రాములు, బావిస్టిన్ గ్రాము మందును లీటర్ నీటితో మొక్కలు తడిసేలా పిచికారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు గాయత్రి, హేమాద్రి, ఆర్బీకే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రణాళికతోనే బంగారు భవిష్యత్తు



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ అన్నపూర్ణశారద

వెదురుకుప్పం: ప్రణాళికాబద్ధంగా చదివితే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని ప్రిన్సిపల్ అన్నపూర్ణ శారద అన్నారు. మంగళవారం మండలంలోని చవటగుంట డాక్టర్ వైఎస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెరీర్ గైడెన్స్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులునైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. కౌటిల్య కెరీర్ గైడెన్స్ సంస్థ అధినేత ఎస్ఎస్‌రెడ్డి మాట్లాడుతూ ఉన్నత లక్ష్యంతో చదివితే ఉద్యోగావకాశాలు వాటంతట అవే అవే వెతుక్కుంటూ వస్తాయన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యంతో కూడుకున్న ఆలోచనతో విద్యనభ్యసించాలన్నారు. ఐక్యూఏసీ కో–ఆర్డినేటర్ వెంకటేశ్, వైఆర్సీ కో–ఆర్డినేటర్ శంకర్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

శ్రీవాణి పుస్తకం ఆవిష్కరణ


శ్రీవాణి పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఈఓ తిరుమలరాజు

పుత్తూరు రూరల్: విద్యార్థుల కోసం పట్టణానికి చెందిన శ్రీసరస్వతీ మాత సాంఘిక సేవా సమాజం అందించిన 'శ్రీవాణి' పుస్తకాన్ని ఎంఈఓ తిరుమలరాజు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశ భక్తిని పెంపొందించేందుకు సమాజం వారి చొరవ సంతోషకరమన్నారు. ఆజాదీకా అమృత మహోత్సవ్ సందర్భంగా 75 మంది స్వాతంత్ర్య సమర యోధుల వీరగాథలను శ్రీవాణి పుస్తకంలో ప్రచురించారని తెలిపారు. కార్యక్రమంలో సేవా సమాజం సభ్యులు వినోదబాబు, ప్రసాదరావు, మాడాప్రసాద్, రవిశంకర్, బాలసుబ్రమణ్యం, రామ్మోహన్‌రెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, ఉపాధ్యాయులు మునిరామ్, యుగంధర్, సుబ్రమణ్యం, రాబర్ట్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారమే ధ్యేయం


వెదురుకుప్పం ఎస్టీ కాలనీలో పనులను పరిశీలిస్తున్న ఎస్ఈ నాగజ్యోతి

వెదురుకుప్పం: గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగజ్యోతి అన్నారు. మంగళవారం వెదురుకుప్పం ఎస్టీ కాలనీలో రూ. 17.9 లక్షలతో నిర్మిస్తున్న ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణ పనులను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ట్యాంకు నిర్మాణ పనులు నాణ్యతగా ఉండాలన్నారు. పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు తాగునీటి వసతిని కల్పించాలన్నారు. జలజీవన్ మిషన్ కింద మండలానికి మొదటి దశలో 31 ట్యాంకులు మంజూరైనట్లు చెప్పారు. జక్కిదొన, వెదురుకుప్పం గ్రామాల్లో ట్యాంకుల నిర్మాణం పూర్తి అయినట్లు తెలిపారు. అనంతరం వెదురుకుప్పంలో పూర్తయిన ట్యాంకు, పాతగుంటలో నిర్మాణ పనులను పరిశీలించారు. ఆమె వెంట ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శైలజాకుమారి, ఏఈలు తిమ్మరాజు(వెదురుకుప్పం), గిరీష్‌కుమార్(కార్వేటినగరం), వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ బూత్‌కమిటీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు రామయ్య ఉన్నారు.

మెరిట్ టెస్ట్‌కు నగరి విద్యార్థులు


పరీక్షలను తనిఖీ చేస్తున్న ఎంఈఓ శ్రీదేవి

నగరి : మున్సిపల్ పరిధి పుదుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 14 మంది విద్యార్థులు సైన్స్ ఉపాధ్యాయురాలి పర్యవేక్షణలో ఎడ్యుకేషనల్ ఎఫిషియన్సీ మెరిట్ టెస్ట్‌కు హాజరయ్యారు. ఆన్‌లైన్‌లో సెల్‌ఫోన్ వినియోగంతో ఈ పరీక్ష నిర్వహించారు. పరీక్ష నిర్వహణను ఎంఈవో శ్రీదేవి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించడం కోసం ఈ పరీక్షలను నిర్వహిస్తున్నారన్నారు. ప్రస్తుతం ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహిస్తున్నారని, ఇందులో 50 శాతం మార్కులు సాధించిన విద్యార్థులు ఈనెల 31వ తేదీన నిర్వహించే మెయిన్స్‌కు హాజరవుతారన్నారు. 7, 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించే ఈ పరీక్షల్లో జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో వచ్చిన వారికి 10వ తరగతి విద్యార్థులైతే బహుమతుల కింద రూ.8వేలు, 6వేలు, నాలుగు వేలు అందిస్తారన్నారు. 7వ తరగతి విద్యార్థులైతే రూ.5 వేలు, 4 వేలు, మూడు వేలు అందిస్తారన్నారు.

అప్రమత్తతతోనే ప్రమాదాల నివారణ


బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న డీటీసీ బసిరెడ్డి

చిత్తూరు రూరల్: వాహనాలు నడిపేవారు అప్రమత్తంగా, ఏకాగ్రతగా ఉండాలని అప్పుడే సురక్షిత ప్రయాణం సాధ్యమవుతోందని డీటీసీ బసిరెడ్డి అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మంగళవారం చిత్తూరు నగరంలో రోడ్డుభద్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. జెండా ఊపి ఆయన ర్యాలీని ప్రారంభించారు. డీటీసీ నుంచి గిరింపేట మీదుగా కలెక్టర్ బంగ్లా వరకు వాహనాల ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండి నడపంలో మెలకువలు అవసరమన్నారు. నిద్ర, మద్యం మత్తుల్లో వాహనాలు నడపకూడదని తెలిపారు. వాహన నడిపేవారు వెంటే అన్ని అర్హత పత్రాలు ఉంచుకోవాలని, రవాణాశాఖాధికారులు అడిగనప్పుడు చూపకుంటే అపరాధ రుసుం వేస్తారని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనాదరులు అధికంగా ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. అతివేగం పనికిరాదన్నారు. ఎంవీఐలు రాజేశ్వరరావు, వాసుదేవరెడ్డి, శ్వేత, మధుసూదన్, మురళి, శివారెడ్డి, శివకుమార్, గాయత్రి, భాగ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.